విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన

తేది.21-04-2017.

# మైనర్ బాలిక రేప్ కేసులో ముగ్గురు నిందితులకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఒన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2013వ సంవత్సరంలో క్రైం.నెం.1074/2013 కేసులో నిందితులైన 1) గాధి మాధవరావు అలియాస్ మాధవ్ (22), 2) కుప్పా సుబ్రహమన్యం అలియాస్ సుబ్బు (27), 3) కోరుపల్లి నాగమహేష్ అలియాస్ మహేష్ (20) లకు ఈ రోజు అనగా ది.21.04.2017న 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు (ఎ.సి.బి. కోర్టు) గారు నిందితులకు మొదటి ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా రెండవ ముద్దాయికి 7 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా మూడవ ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

వివరాల్లోకి వెళితే.. పిర్యాది హైదరాబాద్‌కు చెందిన మైనర్ బాలిక 9వ తరగతి చదువుచూ, స్కూలుకు సరిగా వెళ్ళక పోవుటవలన తల్లి కొట్టింది అని చెప్ప ఇంట్లో ఎవ్వరికీ చెప్పకుండా విజయవాడ వచ్చి కనకదుర్గమ్మ ఆలయంలో ఉండగా మూడవ ముద్దాయి అయిన మహేష్ పిర్యాదితో పరిచయం చేసుకుని తనను ఇంటికా తీసుకుని వెళ్ళతాను అని చెప్పి ట్రైన్‌లో తీసుకుని వెళ్ళుచు సదరు బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినాడు తిరిగి విజయవాడ తీసుకుని వచ్చినాడు అంతట పిర్యాది గతంలో పరిచయం ఉన్న మొదటి ముద్దాయికి ఫోన్ చేయగా అతను వచ్చి తన స్నేహితుని ఇంట్లో పెట్టి ఎవ్వరు లేని సమయంలో ఆమెను రెండు సార్లు మానబంగం చేసినాడు. అలాగే ఆ ఇంటి ప్రక్కన వుండే మూడవ ముద్దాయి కూడా ఆమెను ఎవరు లేని సమయంలో ఆమెను బెదిరించి మానంబంగం చేసినాడు. అంతట ఆ మైనర్ బాలిక కనకదుర్గ గుడిదగ్గర ఉండగా అక్కడ చుట్టు ప్రకలవారు తనకు జరిగిన అన్యాయం గురిచి ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేయమని చెప్పగా. అంతట ఆమే ది.01.12.2013 తేది ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఇచ్చిన పిర్యాదు మేరకు ఒన్‌టౌన్ పోలీస్ వారు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టి అనంతరం ముగ్గురు ముద్దాయిలను ది.02.12.2013వ తేదిన అరెస్టు చేయడమైనది. 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు (ఎ.సి.బి. కోర్టు) వారు 17 మంది సాక్షులను విచారించి 28 కేసుకు సంబందిచిన డాక్యుమెంట్స్‌ను పరిగణలోనికి తీసుకుని ముద్దాయిలపై నేరం రుజువైనందున ముగ్గురు ముద్దాయిలకు జైలు శిక్ష మరియు జరిమానా విధించడమైనది. ఎ.పి.పి. దోనేపూడి సాంబశివరావు గారి ఆధ్వర్యంలో కేసు విచారణ జరిగింది.

నిందితులు 1) గాధి మాధవరావు అలియాస్ మాధవ్ (22), 2) కుప్పా సుబ్రహమన్యం అలియాస్ సుబ్బు (27), 3) కోరుపల్లి నాగమహేష్ అలియాస్ మహేష్ (20) లకు ఈ రోజు అనగా ది.21.04.2017న 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు (ఎ.సి.బి. కోర్టు) గారు నిందితులకు మొదటి ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 5000 రూపాయల జరిమానా రెండవ ముద్దాయికి 7 సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2000 రూపాయల జరిమానా మూడవ ముద్దాయికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 1000 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

---xx---

Scanned by CamScanner